Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం | 9 జూన్ 2024 | పేజీలు 8

# ఇకనైనా కడప - బెంగుళూరు రైల్వే లైన్ పూర్తి అయ్యేనా?

## -ఎపిసిసి మీడియా ఛైర్మెన్, డాక్టర్ ఎన్ తులసి రెడ్డి



**వేంపల్లి ప్రతినిధి సూర్య న్యూస్:** ఇకనైనా కడప - బెంగుళూరు రైల్వే లైన్ పూర్తి అయ్యేనా?.ఎపిసిసి మీడియా ఛైర్మెన్. డాక్టర్ ఎన్ తులసి రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన పత్రిక ముఖంగా తెలియజేస్తూ రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం 2008 లో కాంగ్రెస్ ప్రభుత్వం కడప - రాయచోటి - మదనపల్లి - బెంగుళూరు నూతన బ్రాడ్ గేజ్ రైలు మార్గాన్ని మంజూరు చేసింది. 2010లో నాటి రైల్వే మంత్రి మునియప్ప శంఖుస్థాపన చేశారు. కడప నుంచి పెండ్లిమర్రీ వరకు 21.80 కిలోమీటర్ల పనులు పూర్తి అయ్యాయి. రు 351 కోట్లు ఖర్చు అయింది. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక రాష్ట్ర ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ నిధులు ఇవ్వని కారణంగా రైల్వే శాఖ పనులు నిలిపివేసింది. 17-6-2021 న ఈ ప్రాజెక్టు అవసరం లేదని ముఖ్యమంత్రి రైల్వే శాఖకు లేఖ వ్రాసారు. ఇప్పుడైనా చంద్రబాబు ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్ నిధులు వెంటనే విడుదల చేసి పనులు తిరిగి ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని హితువు పలికారు.

# 'అనంత' నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి

- వరద నిర్వహణపై 72 గంటల్లోగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- నగరంలోని నడిమివంక, మరువవంక అక్రమణలపై చర్యలు తీసుకోవాలి
- వర్షాకాలం నేపథ్యంలో ఒక లక్ష మొక్కలను నాటించాలి

-అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



వివరాలు 2లో

# జడ్పీటీసీ రేసులో..ఆర్ ఆర్..!

- కార్యదీక్షుడిగా గుర్తింపు
- జిల్లా తెదేపా నేతలతో కలిసి ముందడుగు
- ఏకగ్రీవ ఎన్నికకు మంతనాలు
- ఒంటిమిట్టలో జోరందుకున్న రాజకీయం



**రాజంపేట డివిజన్ ప్రత్యేక ప్రతినిధి సూర్యన్యూస్:** గత మూడు సంవత్సరాలుగా కడప జిల్లా పరిషత్ చైర్మన్ పదవిలో వుండి.. రాష్ట్రంలో ఇటీవల జరిగిన ఎన్నికలలో అన్నమయ్య జిల్లాలోని రాజంపేట వైకాపా అభ్యర్థిగా పోటీ చేసి శాసన సభ్యునిగా గెలుపొందిన ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి.. జిల్లా పరిషత్ చైర్మన్ పదవితో పాటు ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యత్వానికి కడప జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు తన రాజీనామా పత్రాన్ని శుక్రవారం అందజేయడంతో ఒంటిమిట్టలో రాజకీయం జోరందుకుంది. ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడిగా బరిలో నిలిచేందుకు అధికార పార్టీ



ఒంటిమిట్ట మండల నాయకులు కసరత్తు చేస్తున్నారు. పార్టీ పెద్దలతో మతనాలు జరిపి ఎలాగైనా ఏకగ్రీవంగా జడ్పీటీసీ సభ్యుడుగా ఎన్నిక కావాలని పావులు కదుపుతున్నారు. కార్యదీక్షుడిగా గుర్తింపు పొంది ప్రజా సేవకుడుగా పేరొందిన ఒంటిమిట్ట మండల యువనేత ఆర్ఆర్ (దున్నూతల రఘురామ్ రెడ్డి) ఒంటిమిట్ట జడ్పీటీసీ రేస్‌లో ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అనుకున్నదే తడవుగా తమ మద్దతుదారులు అభిమాన కార్యకర్తలతో కడప జిల్లా తెదేపా నేతలను కలసి మంతనాలు జరిపి తనకు అనుకూలంగా అధిష్టానం ముందు ప్రతిపాదించాలని కోరినట్లు తెలిసింది. కాగా ఆర్ ఆర్ "మేడా" వర్గీయుడిగా గత ప్రభుత్వంలో క్రియాశీలక నేతగా వ్యవహరించి ప్రజా మన్ననలు పొంది మండలంలో మంచి పట్టు సాధించారు.

మిగతా 2లో

# టిడిపి నాయకుల అరాచకాలను అరికట్టండి

## -జిల్లా ఎస్పీకి వైఎస్సార్సీపీ నాయకులు ఫిర్యాదు

**పుట్టపర్తి, సూర్య వాస్తవం:** సార్వత్రిక ఎన్నికల ఫలితాల అనంతరం వైఎస్సార్సీపీ నేతలు, కార్యకర్తలపై టీడీపీ కార్యకర్తల చేస్తున్న



దాడులను వైసీపీ నాయకులు తీవ్రంగా ఖండించారు. శనివారం కదిరి వైఎస్సార్సీపీ ఇన్చార్జి బిఎస్ మక్బూల్ ఆధ్వర్యంలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చాంద్ భాషతో పాటు ఆ పార్టీ నాయకులు జిల్లా ఎస్పీ మాధవరెడ్డిని జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో కలిసి ఫిర్యాదు చేశారు. జూన్ 4 నుంచి కదిరి నియోజకవర్గంలో కొందరు టీడీపీ కార్యకర్తలు దాడులు చేస్తూ అలజడులు సృష్టించడంతోపాటు సామాన్యులను సైతం భయాందోళనకు గురి చేస్తున్నట్లు ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. పదేపదే కవ్వింపు చర్యలకు పాల్పడుతూ అల్లర్లు సృష్టస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్పీ మాధవరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని వైసీపీ నాయకులకు ఆయన హామీ ఇచ్చారు. ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తూ దాడులకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, మున్సిపల్ చైర్మన్ పరికి సాదిక్ భాష, షామీర్, లీగల్ సెల్ లోకేశ్వర్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి, వెంకట రామి రెడ్డి, ఫైజుల్లా, జడ్పిటిసి కృష్ణ నాయక్, కౌన్సిలర్ రాంప్రసాద్, కలాం తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాల వ్యాపారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలి



**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** నకిలీ విత్తనాల వ్యాపారంపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని యంపిజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నకిలీ విత్తనాల వ్యాపారస్తులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసం చేయడం ఎక్కువగా తయారైంది. నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి చేతికి పంట రాకపోగా, పెట్టిన పెట్టుబడులు రాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం నైరుతి రుతుపవనాల రాకతో ఖరీఫ్ లో రైతులు పంటలు వెయ్యడానికి సిద్ధమైతున్న తరుణంలో మార్కెట్ లో నకిలీ విత్తనాలు రావడం ఎక్కువయ్యాయని, కొన్నింటిని అధికారులు పట్టుకుంటున్న, కొంతమంది వ్యాపారస్తులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని నకిలీ విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్ముతున్నారని వివరించారు. దీంతో పంట చేతికి రాకపోవడంతో ఆర్థికంగా దివాళా తీసి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు ముందు జాగ్రత్తగా నకిలీ విత్తనాల వ్యాపారస్తులపై భరతం పట్టాలని డిమాండ్ చేశారు. అలాగే నకిలీ విత్తనాల వల్ల ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వమే జవాబుదారిగా ఉండి వారికి పూర్తి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని, ఇలాంటి వ్యాపారస్తుల షాపుల పర్మిషన్ రద్దు చేసి వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.



## రామోజీరావుకి నివాళులు

**రాజంపేట టౌన్ సూర్య న్యూస్ :** అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించిన అక్షర యోధుడు రామోజీ రావు గారు లేని లోటు తీర్చలేనిది. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని శనివారం (నవీంచంద్ర కాంప్లెక్స్) టీడీపీ కార్యాలయం నందు రెండు నిమిషాలు మౌనం పాటించి, పూలమాలావేసి నివాళులర్పించిన టీడీపీ రూరల్ మండల అధ్యక్షుడు గన్నే సుబ్బనరసయ్య నాయుడు,అర్బన్ అధ్యక్షుడు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, పార్లమెంట్ అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్ రాజు, మిట్టమీద పల్లె ఎంపీటీసీ గొంటు సురేష్, మండల కార్య నిర్వాణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, పోలి గ్రామ కమిటీ అధ్యక్షులు రామచంద్ర, బ్రాహ్మణపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు కొమ్మి సాంబశివయ్య నాయుడు, కొల్లా వెంకటసుబ్బయ్య నాయుడు,ప్రభాకర్,దుర్గ, శ్రీ ను మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమల పాదయాత్రకు స్వాగతం పలికిన జనసేన నాయకులు



**దువ్వూరు, సూర్య న్యూస్:** దువ్వూరు మండల పరిధిలోని నారాయణపల్లె గ్రామానికి చెందిన టీడీపి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు చేపట్టిన పాదయాత్రకు దువ్వూరు లో జనసేన నాయకులు పాశం లక్ష్మి నరసయ్య స్వాగతం పలికారు. శనివారం సుమారు20మంది తో పాదయాత్ర కు బయలుదేరారు. దువ్వూరు కు చేరుకున్న పాదయాత్రకు నియోజకవర్గ జనసేన నాయకులు పాశం లక్ష్మి నరసయ్య సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు సంబరాలు



**పోరుమామిళ్ల సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సార్వ త్రిక ఎన్నికల్లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో అఖండ మెజారిటీతో గెలవడమే కాకుండా పోటీ చేసిన ప్రతి స్థానంలో గెలిచి దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయం సృష్టించినందుకు బద్వేలు నియోజకవర్గ యువబలిజ సంఘం అధ్యక్షులు రుద్రా శ్రీకాంత్ రాయల్ ఆధ్వర్యంలో కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ఆలయంలో 101 టెంకాయలు కొట్టి, బాణాసంచా పేల్చి, పవన్ కళ్యాణ్ పేరుపై అర్చన చేయించి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రాయల్ మాట్లాడుతూ 2019 ఎన్నికల తరువాత పవన్ కళ్యాణ్ శాసనసభ సభ్యుడుగా గెలవాలని వెంకటేశ్వర స్వామికి మొక్కానని ఆ కోరిక తీరినందుకు నేడు వెంకటేశ్వర స్వామికి 101 టెంకాయ కొట్టి మొక్కుబడి తీర్చుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ ఇంతింతై వటుడింతై అన్న చందాన రాష్ట్ర రాజకీయాలలోనే కాకుండా దేశ రాజకీయాలలో కూడా సుస్థిర స్థానం సంపాదించారని ఆయన వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల భవిష్యత్తు దేదీప్యమానంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘ నేతలు తిరుమల శెట్టి సుబ్బారావు, సీతావెంకటసుబ్బయ్య, రెడ్డి చెర్ల రామకృష్ణ, యనమల సుధాకర్, జాండ్లవరం చలపతి, సీతా బాలాజీ, లకిడి శ్రీరాములు, తోట జనార్దన్, లాయం బాబాయి, లకిడి వంశీ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావుకు ఘన నివాళి...

**కడప సూర్య న్యూస్:** కడప నగరం స్థానిక వై జంక్షన్ లో ఉన్న స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆర్ఎస్యు రాష్ట్ర అధ్యక్షులు వేణుతుర్ల రవిశంకర్ రెడ్డి జనసేన నాయకులు తుంగ రమణయ్య ఆధ్వర్యంలో ఈనాడు అధినేత రామోజీరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వయసు మీద పడటంతో తీవ్ర అనారోగ్యం కారణంగా ఆయన మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో నానక్ గూడలోని స్టార్ హాస్పిటల్ కు తరలించారు వారు తెలిపారు.వెంటిలేటర్ పై వైద్య చికిత్స పొందుతూనే ఆయన తుది శ్వాస విడిచారు. ఈ రోజు తెల్లవారుజామున 4 గంటల 50 నిమిషాలకు ఆయన కన్నుమూశారు, రామోజీరావు వయస్సు 87 ఏళ్లు. వ్యాపార దిగ్గజంగా ఆయనకు గొప్ప పేరుంది. మీడియాతో పాటు అనేక వ్యాపారాల్లో రాటుదేలారు రామోజీరావు. ఈనాడు సంస్థలు, మార్గదర్శి చిట్‌ఫండ్స్, ప్రియా ఫుడ్స్ వంటి వ్యాపారాలు నెలకొల్పి ఎంతో మందికి ఉపాధి కల్పిస్తున్నారు. అంతేగాక రామోజీ ఫిల్మ్ సిటీ ఏర్పాటు చేసి హైదరాబాద్, సినీ పరిశ్రమ అభివృద్ధిలో భాగమయ్యారు ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు ఆ దేవుడు మనో ధైర్యం కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగు యువత నగర కార్యదర్శి శివ, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు వీరబ్రహ్మం, శ్రీకాంత్, శీలం, మహేష్, అంజి, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.




## 'అనంత' నియోజకవర్గ అభివృద్ధికి అధికారులు సహకారం అందించాలి

**అనంతపురం క్రైం సూర్య న్యూస్ :**అనంతపురం అర్బన్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పిలుపునిచ్చారు. శనివారం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో నగరపాలక సంస్థ పరిధిలోని అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనంత నియోజకవర్గ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన సహకారం అందిస్తామన్నారు. వరద నిర్వహణలో భాగంగా భారీ వర్షం వచ్చి ఎక్కువ నీరు వస్తే ఎక్కడ నుంచి ఎక్కడికి పోతుంది, ఎక్కడ ప్రభావితం అవుతుంది అనే దానిపై వచ్చే 72 గంటల్లోగా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. నగరంలోని నడిమివంక, మరువవంకలు, డ్రైనేజీ వ్యవస్థపై నగరపాలక సంస్థ కమిషనర్ సమావేశం నిర్వహించాలని, ఈ సమావేశంలో మున్సిపల్ ఆర్డి, ఎస్ఈ, టౌన్ ప్లానర్, డిపిఓ, తహసిల్దార్, తదితరులు పాల్గొనాలన్నారు. నడిమివంక, మరువవంకలు వెళ్లే ప్రాంతంపై పరిశీలించి, ఎక్కడ చెత్త ఉండేందుకు వీలు లేకుండా తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా వంకలలో చెత్త తొలగించేందుకు పలుచోట్ల మట్టివేసి దారి ఏర్పాటు చేయాలన్నారు. నగరపాలక సంస్థ చుట్టూ ఉన్న పంచాయతీలతో సమన్వయం చేసుకొని అధికారులు పని చేయాలన్నారు. వంకల్లో ఎక్కడా నీరు బ్లాక్ కావడానికి వీలు లేకుండా చెత్త తొలగించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో కూడా డ్రైవ్ ద్వారా డ్రైనేజీలను పరిశీలన చేయాలన్నారు. ఆల్ ఇండియా రేడియోలో మున్సిపల్ కమిషనర్ ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించాలని, ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలన్నారు. వర్షాకాలం సీజన్ నేపథ్యంలో మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబలకుండా శానిటేషన్ కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, ఫాగింగ్ చేయించాలన్నారు. ఫాగింగ్ చేయడం చేపట్టారా లేదా అనేది శానిటేషన్ సెక్రటరీ ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలని, ఈ విషయమై కంట్రోల్ రూమ్ నుంచి మానిటర్ చేయాలన్నారు. కీలకమైన ప్రాంతాలను గుర్తించి అక్కడ ఐఈసి మెటీరియల్ ను ప్రదర్శించాలన్నారు. నీటి నిల్వ ఉన్నచోట ఆయిల్ బాల్స్ వేయడం, స్ప్రేయింగ్ చేయించాలని, జూలై, ఆగస్టు నుంచి మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు మొదలయ్యే అవకాశాలు ఉన్నాయని, ఇందుకోసం ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో వీధి దీపాలు ఎక్కడైనా పని చేయకపోతే వాటిని పనిచేసేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో అనంతపురం ఎమ్మెల్యేగా విజయం సాధించిన దగ్గుపాటి ప్రసాద్ కి జిల్లా కలెక్టర్ అభినందనలు తెలిపారు.

**నగరంలోని నడిమివంక, మరువవంక అక్రమణలపై చర్యలు తీసుకోవాలి : అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

నగరంలోని నడిమివంక, మరువవంక అక్రమణలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు. నగరంలోని నడిమివంక, మరువవంక వెళ్లే ప్రాంతాల్లో పలుచోట్ల ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోయిందని, నగరంలో ఆ వంకలు మూడు కిలోమీటర్ల మేర వెళ్తుండగా, భారీ వర్షాలు వల్ల వరదలు వచ్చినప్పుడు వంకలు బ్లాక్ అయి నీరు పైకి వచ్చి కాలనీలలోకి చేరుతున్నాయన్నారు. ఆయా వంకలపై ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయని, వంకలపై నిర్మాణాలు కట్టారని, ఆక్రమణలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో మున్సిపాలిటీల తరఫున ఒక లక్ష మొక్కలను నాటించాలని, వాటిని సంరక్షించాలన్నారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్డీ పివిఎస్ఎన్ మూర్తి, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ సురేంద్ర, పబ్లిక్ హెల్త్ డిఎస్ఈ రామ్మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ లింగమయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జడ్పీటీసీ రేస్‌లో..ఆర్ ఆర్..!

**(మొదటి పేజీ తరువాయి)** "మేడా" ఆదేశానుసారం తెదేపాలో చేరి కూటమి సభ్యులతో కలిసి అదే ఊపులో పార్టీ కోసం నిస్పక్షపాతంగా పనిచేసి శభాష్ అనిపించుకున్నారు. కొందరి చౌకబారు రాజకీయం కారణంగా రాజంపేటలో తమ పార్టీ ఓడినందుకు లోలోన మదనపడినా.. రాష్ట్ర వ్యాప్తంగా అఖండ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించి అధికారంలోకి రావడంతో సంతోషపడి, పార్టీ పెద్దలను కలిసి అభినందనలు తెలుపుతూ, పార్టీ కోసం పనిచేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఎన్నికలలో గెలిచిన శాసనసభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతూ ముందుకు కదలారు. ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడిగా బరిలో నిలిచి గెలుపొందాలని ఆర్ ఆర్ తహతహలాడుతున్న సమాచారం. ఏది ఏమైనప్పటికీ గత అనుభవంతో పార్టీ పెద్దల సూచనలు సలహాలు మేరకు ముందుకు కదలి మేడా వర్గీయుల మద్దతును కూడగట్టుకుని ఏకగ్రీవంగా ఎన్నికయ్యేందుకు ఒంటిమిట్ట మండలానికి చెందిన దున్నూతల రఘురామ్ రెడ్డి (ఆర్ఆర్) పావులు కదుపుతున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఆర్ఆర్ కదలికతో ఒంటిమిట్ట రాజకీయం వేడెక్కింది. ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి కూడా జడ్పీటీసీ అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నట్లు సమాచారం. ఈయనకు ఒంటిమిట్ట మండల తెదేపా నాయకులు కొందరు మద్దతు తెలిపినట్లు ఊహాగానాలు వస్తున్నాయి. అయినప్పటికీ పార్టీ పెద్దలు తనకే మద్దతు పలుకుతారని యువ నేత ఆర్ఆర్ ఆశా దృక్పథంతో ఆట మొదలెట్టారు. రాజంపేటలోని "మేడా" వర్గాన్ని తెదేపాలో చేర్చేందుకు "మేడా" ఆదేశానుసారం ముందుగా ఆట మొదలెట్టి ఆర్ఆర్ సక్సెస్ అయ్యారు. కూటమి కొలువులో ప్రధాన భూమిక పోషించారు కూడా. అలాగే నేడు ఒంటిమిట్ట జడ్పీటీసీ సభ్యుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడాలని స్థానిక నేతల మద్దతు కూడగట్టుకుని ముందుగా ఆట మొదలెట్టారు. అదృష్టం కలిసొస్తే కడప జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడుగా తనదైన శైలిలో కాలు పెట్టాలని కడప జిల్లా తెదేపా నేతలతో కలసి ఆర్ఆర్ ఆశా దృక్పథంతో ముందడుగు వేయడం ఒంటిమిట్ట మండలంలో చర్చనీయాంశంగా మారింది. పార్టీ పెద్దలు యువనేతకు పట్టం కడతారా లేదా అన్నది వేచి చూడాల్సిందే.



## కనకదుర్గమ్మ సన్నిధిలో ముక్కా, ఆరవ శ్రీధర్

**రైల్వే కోడూరు సూర్య న్యూస్:**రైల్వే కోడూరు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ ముక్కా రూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు అమ్మవారి దర్శనానికై విజయవాడ కనకదుర్గ అమ్మవారిని శనివారం రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ముక్కా రూపానంద రెడ్డి కుటుంబ సభ్యులు, రైల్వే కోడూరు నూతన శాసనసభ్యులు అరవ శ్రీధర్ దర్శించుకున్నారు.వారికి ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయ మర్యాదలతో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైల్వే కోడూరు ప్రజలు, రాష్ట్ర ప్రజలు చల్లగా ఉండాలని అమ్మవారిని కోరినట్లు వారు తెలియజేశారు.

## సోహెల్‌ను పరామర్శించిన టిడిపి నాయకులు

**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** ప్రొద్దుటూరు పట్టణంలో శుక్రవారం వైసిపి నాయకుల చేతిలో గాయపడి చికిత్స తీసుకొంటున్న తెదేపా 19వ వార్డు యువకుడు సోహెల్ ను శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో కలసిన టిడిపి నాయకులు మెట్టుపల్లె రామచంద్రారెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వియస్ ముక్తియార్ తదితరులు పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.



## మొక్కులు చెల్లించుకున్న టిడిపి నాయకులు

**సింహాద్రిపురం ప్రతినిధి సూర్య న్యూస్:** టీడీపీ కూటమి అధికారంలోకి రావడంతో సింహాద్రిపురం మండలం ఎస్ సి కాలనిలో వెలసిన రామాలయంలో టీడీపీ నాయకుడు పుల్లప్ప హరి ఆధ్వర్యంలో సింహాద్రిపురం మండల టిడిపి నాయకులు కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల జగన్మోహన్ రెడ్డి పరిపాలనను సార్వత్రిక ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పి స్వస్తి పలికారని, రాష్ట్ర అభివృద్ధి జరగాలన్న, సంక్షేమం అభివృద్ధి చెందాలన్నా, పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, అన్ని వర్గాల వారికి సముచిత న్యాయం జరగాలంటే చంద్రబాబు తోనే సాధ్యమవుతుందని, రాష్ట్ర ప్రజలు మళ్లీ ముఖ్యమంత్రిని చేశారని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని సింహాద్రిపురం లోని రామాలయంలో కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండల టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వైకోట గ్రామపంచాయతీలో సుడిగాలి పర్యటన



**ఓబులువారిపల్లె సూర్య న్యూస్:** శనివారం నాడు రైల్వేకోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వైకోట పంచాయతీలోని సున్నపురాళ్లపల్లి, కొత్త హరిజనవాడ, తిరుగుడుపల్లి హరిజనవాడ గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చంగల్ రాయుడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ఘనవిజయం సాధించడంతో రాక్షస పాలన అంతమైందని ఇకనుంచి రామరాజ్యమేనని గతంలో ఉన్నట్లుగా రైల్వేకోడూరు నియోజకవర్గంలో ప్రజలకు అండగా అందుబాటులో ఉంటానని, ప్రజల సమస్యలను తీర్చడమే లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలియజేశారు.లిలిముందుగా ఈ పర్యటనకు విచ్చేసిన బత్యాల గారిని గ్రామస్తులు మేళతాళాలతో బాణసంచా పేలుస్తూ పూలు చల్లుతూ కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం అనంతరం వైకోట సున్నపురాళ్లపల్లి గ్రామంలో టిడిపి నేత ఉప సర్పంచ్ పందేటి జగత్ ప్రసాద్ వర్మ ఏర్పాటు చేసిన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆడపాల బాలాజీ, తెలుగుయువత జిల్లా మాజీ అధ్యక్షుడు బొక్కసం సునీల్, దండు సోమయ్య, బజారు సుబ్రహ్మణ్యం, అనంతరాజుపేట మాజీ ఎంపీటీసీ గ్రందే బాలసుబ్రమణ్యం, బండారు చంద్ర, శ్రీహరి, కోటి, ప్రభాకర్ ఇంకా కూటమి నాయకులు, కార్యకర్తలు బత్యాల గారి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కడప-తిరుపతి హైవేపై రోడ్డు ప్రమాదం



**రైల్వే కోడూరు సూర్య న్యూస్:** రైల్వే కోడూరు మండలంలోని శనివారం మాధవరం పోడు హరిజనవాడ గ్రామ సమీపంలో కడప, తిరుపతి ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్యాంకర్, ఒక వ్యానును బలంగా ఢీకొనడంతో ఇద్దరు డ్రైవర్లు స్వల్పంగా గాయాలతో బయటపడ్డారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదంలో ఎలాంటి ఎవరికీ ప్రాణ నష్టం జరగకపోవడంతో ఇరువురు ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదం ఎలా జరిగింది అనే విషయంలో కారణాలు పూర్తిగా తెలియాల్సి ఉంది.

## మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్



**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** కడప ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు డీఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో శనివారం ప్రొద్దుటూరు ట్రాఫిక్ సీఐ యుగంధర్, స్టేషన్ సిబ్బంది ప్రొద్దుటూరు పట్టణంలో మైనర్ డ్రైవింగ్ మీద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీయస్పీ తల్లిదండ్రులను పిలిపించి మైనర్లకు బైక్లు ఇవ్వవద్దని కౌన్సెలింగ్ ఇచ్చి, ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు ముద్దాయిలు అవుతారని హెచ్చరించి, మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించారు.

## టిడిపి నాయకులను సన్మానించిన బలిజ సంఘం నాయకులు

**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో శనివారం బలిజ సంఘం నాయకులు టిడిపి నాయకులను సన్మానించి, కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యేగా తమ అభిమాన నాయకుడు నంద్యాల వరదరాజులరెడ్డి 6వసారి విజయం సాధించడంతో తెలుగుదేశం కార్యాలయ ఆవరణంలో సంబరాలు కొనసాగుతున్నాయి. కార్యాలయ ఆవరణలో అభిమానుల సంబరాలలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులు ఎమ్మెల్యే సోదరుడు నంద్యాల ఆనంద భార్గవరెడ్డిని పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటసాల వెంకటేశ్వర్లుని బలిజ సంఘీయులు సన్మానించి, కేక్ కట్ చేసి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు మూర్తి నరసింహులు, హరి, శ్రీనివాసులు, ఆవుల శ్రీనివాసులు, సుదర్శన్, మహేంద్ర, వైద్యులు మూర్తి, మణికంఠ, రాఘవ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



## రామోజీరావుకు నివాళి అర్పించిన టిడిపి, జనసేన నాయకులు




**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని జనసేన పార్టీ నాయకులు తెలిపారు. శనివారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో రామోజిరావు చిత్ర పటానికి పూలమాల వేసి సంతాపాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షర యోధుడుగా రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసిన రామోజీ తెలుగు ప్రజల ఆస్తి అన్నారు. ఆయన మరణం తెలుగు ప్రజలకే కాక, దేశానికి కూడా తీరని లోటన్నారు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరమన్నారు. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారన్నారు. మీడియా రంగంలో రామోజీ ప్రత్యేకమైన శకమని, ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా రామోజీరావు విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని కొనియాడారు. దశాబ్దాల తన ప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పనిచేశారన్నారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరం, ఆయన ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించుకోలేకపోతున్నా రామోజీ అస్తమయంపై వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ బి.సీ నాయకులు వెంకట కృష్ణ యాదవ్, జనసేన పార్టీ నాయకులు బాల భాస్కర్ రెడ్డి, బి.సీ నాయకులు మాడి శెట్టి ప్రతాప్, జనసేన పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, చిలకల గోవిందు, సంజీవ, రాము, వెంకట కృష్ణ, పంజాగాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

### ఆంధ్రుల ఆత్మబంధువు రామోజీరావుకు నివాళి



**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** ప్రతి తెలుగు ఇంట ప్రసార మాధ్యమాల ద్వారా అందరికీ చేరువై విజ్ఞానాన్ని అందించిన బహుముఖ ప్రజ్ఞానిధి అక్షర యోధుడు రామోజీరావు అని అయన మృతికి కడప జిల్లా రచయితల సంఘం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం ఘన నివాళి అర్పించారు. రామోజీరావు భాషాభివృద్ధికి, వికాసానికి తన పత్రికలైన ఈనాడు చతుర విపుల తెలుగు వెలుగు ద్వారా ఎంతో కృషి చేశారని తెలుగు నుడికారానికి పలుకుబడుల అభివృద్ధికి పాటు పడ్డారని ఆయన అన్నారు. ప్రాథమిక విద్య మాతృభాషలలో సాగాలని ఎలిగేత్తి చాటిన వ్యక్తి రామోజీరావు, నిర్మాణానికి తెలుగు వెలుగు పత్రిక ప్రారంభానికి ముందుగా రామోజీ ఫిలిం సిటీ లో సమావేశానికి నన్ను ఆహ్వానించడం మరువలేని సంఘటన అన్నారు. ఆయన లోటు ఎన్నటికీ తీరని ఒక మహానుభావుని ఆంధ్రదేశం కోల్పోయిందని ఆయనకుమృతికి సంతాపం ప్రకటించారు.

### రామోజీరావు కు ప్రవీణ్ నివాళి

**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** ఈనాడు మీడియా సంస్థల అధినేత రామోజీరావు కు ప్రొద్దుటూరు టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి నివాళి అర్పించారు. శనివారం తెల్లవారు జామున రామోజీరావు మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోని రామోజీ ఫిల్మ్ సిటీలో ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన ప్రవీణ్ నివాళి అర్పించారు. ఆయన మాట్లాడుతూ పత్రికా రంగంలో నవశకం నిర్మాణ ప్రదాత చెరుకూరి రామోజీ రావు అని, ఆయన మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## ప్రజా సంబంధ వ్యవహారాలపై అమానుష దాడులా

**రైల్వే కోడూరు సూర్య న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలోని నూతనంగా ప్రజలకు అవసరమైన బస్ షెల్టర్ , వాష్ రూమ్ పై కొంతమంది అల్లరి మూకలు దాడులు చేసి విద్యుత్ కనెక్షన్ సీసీ కెమెరాల ధ్వంసం తదితర వాటిపై దాడులు చేయడం అత్యంత విచారకరమైన విషయమని, రైల్వేకోడూరు పట్టణంలో పలువురు విమర్శిస్తున్నారు. గత మూడు రోజుల క్రితం వైస్ ఎంపీపీ నిర్మించిన బస్ షెల్టర్ ను దాదాపు లక్షలాది రూపాయలు వెచ్చించి ప్రజలకు అవసరాలను ప్రజలకు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నిర్మింపబడ్డ బస్ షెల్టర్ పై సాధింపుగా ఇటువంటి విధ్వంసకర చర్యలను పట్టణ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. అభివృద్ధిపై పోటీపడి పనిచేసుకుంటే బాగుంటుందని అత్యంత వ్యయంతో నిర్మింపబడ్డ బస్ షెల్టర్ పై దాడులు చేయడం ప్రజా సంఘాలు పూర్తిస్థాయిలో వ్యతిరేకిస్తున్నాయి. వందలాదిమంది కొన్ని సంవత్సరాలుగా దీని నిర్మాణం లేనప్పుడు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ ఉన్న సందర్భంలో వైసిపి ప్రభుత్వం రాగానే వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి సొంత నిధులతో వైభవంగా ప్రారంభించి ప్రజా అవసరాలను తీర్చారని, ఇటువంటి వారిపై కక్ష సాధింపు చేయడం నియోజకవర్గ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. దీనిపై అగ్ర నాయకులు మందలించినట్టు కూడా తెలిసింది.




## శ్రీ అగస్త్యేశ్వర స్వామి దేవస్థానంలో మృత్యుంజయ మహా హోమం

**ప్రొద్దుటూరు, సూర్య న్యూస్:** స్థానిక అగస్త్యేశ్వర స్వామి దేవాలయంలో శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ప్రాతః కాలం నుండి స్వామివారికి రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకు మార్చనలు, ఉదయం ఏడు గంటలకు విశేషముగా గణపతి, నవగ్రహ, ఉపగ్రహ, ఉప దేవత, మృత్యుంజయ మహా హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవో అండ్ అసిస్టెంట్ కమిషనర్ శంకర బాలాజీ, చైర్మన్ కొత్త మిద్దె రఘురాంరెడ్డి, పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.



## రామోజీరావు మృతి తీరని లోటు : ఆరిఫ్,లక్కిరెడ్డిపల్లి తెదేపా మండల నాయకులు



**లక్కిరెడ్డిపల్లె సూర్య న్యూస్ :** రామోజీ గ్రూప్ ఈనాడు సంస్థల అధినేత అక్షర యోధులు రామోజీరావు మృతి పత్రికా రంగానికి తీరని లోటుని లకిరెడ్డిపల్లి తెలుగుదేశం పార్టీ మండల నాయకులు ఆరిఫ్ అన్నారు. లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రామోజీరావు చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెదేపా మండల నాయకులు రామోజీరావు మృతి పత్రిక రంగానికి తీరని లోటు అని పత్రికా రంగానికి ఆయన ఎనలేని సేవలందించారని, పత్రికా రంగంలో సినీ రంగంలో ఆయన ఎన్నో విజయాలు సాధించారని రామోజీరావు లేని లోటు ఎవరు పుర్చలేని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి మదన్మోహన్, రాజంపేట పార్లమెంట్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ షఫీ నాయక్, మసూద్, నసిరుద్దీన్, కాంటాక్ట్ రాజు,జయ చంద్రారెడ్డి, జెకే , రాయవరం బాబు , తదితరులు పాల్గొన్నారు

## రామోజీరావు మరణ వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల



**రాజంపేట టౌన్ సూర్య న్యూస్ :** శనివారం నాడు అక్షర యోధుడు, ఈనాడు సంస్థల అధినేత పద్మవిభూషణ్ శ్రీ రామోజీరావు మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన అక్షర యోధుడుగా శ్రీ రామోజీ తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారు. తెలుగు వారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్రవేసుకున్న రామోజీ గారు తెలుగు ప్రజల ఆస్తి.లిఆయన మరణం తెలుగు ప్రజలకే కాదు, దేశానికి కూడా తీరనిలోటు. సమాజ హితం కోసం అనుక్షణం పనిచేసిన ఆయన కీర్తి అజరామరం. ఈనాడు గ్రూపు సంస్థల స్థాపనతో వేల మందికి ఉపాధి కల్పించారు. మీడియా రంగంలో శ్రీ రామోజీది ప్రత్యేకమైన శకం. ఎన్నో సవాళ్లను, సమస్యలను అధిగమించి ఎక్కడా తలవంచకుండా శ్రీ రామోజీరావు విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం. దశాబ్దాలతనప్రయాణంలో అనుక్షణం ప్రజల మంచి కోసం, సమాజ హితం కోసం రామోజీరావు పని చేశారు. మీడియా రంగంలో ఆయనొక శిఖరం, ఆయన ఇక లేరు అనే విషయాన్ని జీర్ణించు కోలేక పోతున్నాము. మంచినిమంచి, చెడు ను చెడుఅనిచెప్పేఆయనతీరు సమస్యలపై పోరాటంలో ఆయన నాకు ఒక స్ఫూర్తి ప్రజలకు మంచి పాలసీలు అందించే విషయంలో రామోజీ సూచనలు, సలహాలు ఎప్పుడూ ఉన్నతంగా ఉండేవి. రామోజీ మృతిపై వారి కుటుంబ సభ్యులకు, ఈనాడు గ్రూపు సంస్థల సిబ్బందికి ప్రగాఢ సానుభూతిని తెలియ జేస్తున్నానన్నాను. అలాగే రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని కోరాలని ఆ సర్వేశ్వరుని ప్రార్థిస్తున్నాను. అన్నారు

## కూటమి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదంలో ముందుకు దూసుకు పోతుంది

### అన్నమయ్య జిల్లా జనసేన నాయకులు జిలకర మురళి రాయల్



**రాజంపేట ప్రతినిధి సూర్య న్యూస్** : గల్ఫ్ దేశమైన కువైట్ లో అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం రాజుగుంట గ్రామస్తులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవం గా కూటమి విజయోస్తవ వేడుకలు కువైట్ లోని ఉమేరియా గార్డెన్ లో రాజుగుంట గ్రామ పెద్దలు గ్రామ యువత,ఆధ్వర్యంలో విజయోస్తవ వేడుకలు వైభవం గా జరిగాయి. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ అన్నమయ్య జిల్లా నాయకులు జిలకరమురళిరాయల్ముఖ్య అతిధిగా పాల్గొనారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసి ఈ సందర్బంగా మాట్లాడుతూ కూటమి గెలుపు ఆంధ్రప్రదేశ్ ప్రజల ఒక ఘన విజయమని రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదం లో ముందుకు దూసుకు పోతుందని రాజుగుంట ఒక్క సారి మాట ఇస్తే మాట తప్పని ప్రజలు అని కొనియాడరు ఈ కార్యక్రమం లో ముందుగా పవన్ కళ్యాణ్ చిత్ర పటానికి పాలాభిషేకం చేసి సభను ప్రారంభిచడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాజుగుంట పెద్దలు యువత తో పాటు జనసేన పార్టీ గల్ఫ్ నాయకులు కాంచన శ్రీకాంత్ జనసేన పార్టీ కువైట్ నాయకులు కోలా మురళి రాయల్ జగిలి ఓబులేసు దండు వేణు మరియు రైల్వే కోడూరు అన్ని మండలాల జనసేన పార్టీ టీటీపి బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వేలాది మంది పాల్గొని జయప్రదం చేశారు. కార్యక్రమం అనంతరం వచ్చిన వేలాది మందికి భోజనం ఏర్పాటు చేసిన రాజుగుంట గ్రామస్తులు కు “ జిలకర మురళి రాయల్ ప్రతేక కృతజ్ఞతలు తెలియజేసారులిఈ కార్యక్రమం లో తెలుగు దేశం జనసేన పార్టీ అభిమానులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ప్రజాశాంతికి భంగం కలిగించిన - శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన ఉపేక్షించం

### ట్రాఫిక్ సిఐ సురేష్ రెడ్డి

**పులివెందుల అర్బన్ సూర్య న్యూస్ :** సోషల్ మీడియా వేదికగా తప్పుడు రెచ్చగొట్టే పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, రాజకీయ వ్యక్తుల విగ్రాహాలు, ప్రభుత్వ ప్రైవేటు ఆస్తులు ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితిలో వదిలేది లేదని,ప్రజాశాంతికి భంగం కలిగించిన లేదా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన ఉపేక్షించ మని,ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తు కాబట్టి వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉందని ట్రాఫిక్ సిఐ ఎ.సురేష్ రెడ్డి పట్టణ ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు. ఈ సందర్భంగా పత్రికా ముఖ్యంగా సమాచారాన్ని తెలియజేస్తూ సమాజంలో శాంతి, సమరసతని కాపాడటం మనందరి బాధ్యతని సోషల్ మీడియా లేదా వాట్సాప్ లలో ఎటువంటి విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫోటోలు పోస్ట్ చేస్తే గ్రూప్ అడ్మిన్స్ వారే పూర్తి భాధ్యత వహించాలని,ఎన్నికల ఫలి తాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలలో కొందరు రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారని,ఇలాంటి పోస్టులు వ్యాపిం పచేయడం ద్వారా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారు. గ్రూపులలో ఎవరైనా ప్రజాశాంతికి విఘాతం కలిగించే విధంగా పోస్ట్ చేస్తే వారిపైనే కాకుండా గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్ట పరమైన చర్యలు తీసుకోబడునని,వివాదాస్పద విషయాలు లేదా తప్పుదారిపట్టించే సమాచారం పంపినవారిని గ్రూప్ నుండి వెంటనే తొలగించాలి. అసత్య ప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్టవిరుద్ధం. రెచ్చగొట్టే పోస్టులు, ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం లేదా స్టేటస్‌లుగా పెట్టడం నిషిద్ధం. వాట్సాప్ గ్రూప్ అడ్మిన్లు ఈ విషయంలో అప్రమత్తంగా ఉండాలి. రాజకీయ విగ్రహాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తుల ధ్వంసం చేసే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఇలాంటి చర్యలు సామాజిక శాంతి భద్రతలకు ప్రమాదకరం కావున,వీటినిపూర్తిగా అరికట్టడమే లక్ష్యం. ఆస్తులు ధ్వంసం చేయడం ద్వారా సామాజిక కల్లోలాలు సృష్టించబడతాయి. ప్రజల్లో భయం, ఆందోళన, అసురక్షిత భావాలను పెంచుతుంది. ఇలాంటి చర్యలు సమాజంలో సంఘీ భావాన్ని దెబ్బతీస్తాయి .ప్రభుత్వ ఆస్తులు ప్రజల సొత్తు కాబట్టి వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రతి పౌరుడికి ఉంది. ప్రైవేట్ ఆస్తులు వ్యక్తిగత సంపద, కష్టార్జితం. వాటినిధ్వంసంచేయడంవారి ఆర్థిక స్థితిని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఆస్తులు ధ్వంసం చేయడం ద్వారా వ్యక్తిగత హక్కులను ఉల్లంఘించడం అవుతుంది. ఆస్తులు ధ్వంసం చేయడం వంటి చర్యలు సమాజంలో విభేదాలు, విభజనలకు కారణమవుతాయి అని హెచ్చరిం చారు. సామాజిక సామరస్యాన్ని కాపాడుకోవడానికి ఇలాంటి చర్యలను తక్షణమే అరికట్టడం అవసరం. రాజకీయ విగ్రహాలు, ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆస్తులు ధ్వంసం చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేది లేదని ఇలాంటి నేరగాళ్లను గుర్తించి, వారిపైకఠిన చర్యలుతీసుకోవడంద్వారాభవి ష్యత్తు లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడవచ్చు. ప్రజలు సామాజిక శాంతి భద్రతలను కాపాడుకోవడానికిసహకరించాలని,ఇలాంటి నేర చర్యలను అరికట్టాలని ప్రజలను సీఐ సురేష్ రెడ్డి కోరారు.

## నారాయణపల్లె నుంచి తిరుమలకు పాదయాత్ర

### - జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించిన టిడిపి నాయకులు



పాదయాత్రను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

**దువ్వూరు, సూర్యన్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని నారాయణపల్లె గ్రామానికి చెందిన టీడీపి నాయకులు ఏరువ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో తిరుమలకు సుమారు20మందితో పాదయాత్ర కు బయలుదేరారు. శనివారం ఉదయం నారాయణ పల్లె నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్రనుతెలుగుదేశంనాయకులుగంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి ,తెలుగు యువత నాయకులుబోరెడ్డివెంకటరెడ్డిలుజెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో వచ్చి మైదుకూరు శాసనసభ్యులుగా సుధాకర్ యాదవ్ గెలుచి నందుకేఈ పాదయాత్రతోవెంకటేశ్వరస్వామినిదర్శించుకుంటామని అందుకు తిరుమలకు పాదయాత్రతోబయలుదేరుతున్నామని తెలిపారు. పాదయాత్రకు మండలంలో టిడిపినాయకులు గ్రామ, గ్రామాన స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

## నివాళులర్పించిన చెన్నకేశవరెడ్డి



**పామిడి సూర్య న్యూస్ :** మండల పరిధిలో కత్రిమల గ్రామ విఆర్ఓ. అమర రోడ్డు ప్రమాదంలో మరణించారు విషయం తెలుసుకున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా నాయకుడు కత్తిరిమల చెన్నకేశవరెడ్డి అమర్ మృతదేహానికి వాళనడిపించి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం సిబ్బందితో ఎలా జరిగిందని వివరాలు కనుక్కుని ఆరా తీశారు ఏది ఏమైనా అమర్ మరణించడం మా గ్రామానికి తీరని లోటని తెలియజేశారుఈకార్యక్రమంలోవైయస్సార్‌కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే పుట్టాను కలిసిన దువ్వూరు తెదేపా నాయకులు

**దువ్వూరు సూర్యన్యూస్ :** మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ను కలిసిన దువ్వూరు మండల తెదేపా నాయకులు కలిశారు. శనివారం మండల టిడిపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, ఎన్. వెంకటేశ్వరరెడ్డి హైదరాబాద్ లోనిపుట్టా సుధాకర్ యాదవ్ స్వగృహంలో దువ్వూరు మండల టీడీపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి, పెద్ద జొన్నవరం గ్రామానికి చెందిన టీడీపి నాయకులు నల్లదిమ్మగారి వెంకటేశ్వరరెడ్డి మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ ను కలసి అబినందనలు తెలిపారు. అనంతరం మండల రాజకీయల పరిస్థితులపై చర్చించినట్లు తెలుస్తోంది.



సుధాకర్ యాదవ్‌ను కలసిన టీడీపీ నాయకులు

## ఎస్ పిఎఫ్ ఆవిర్భావ సభ విజయవంతం చేయాలి

### పైడిపల్లి కిశోర్ పిలుపు



**పులివెందుల రురల్ సూర్యన్యూస్ :** వచ్చే నెల జూలై 31వ తేదీన కడప నగరం పరిధిలోని ప్రెస్ క్లబ్ నందు స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆవిర్భావ సభ నిర్వహించనున్నట్లు, ఈ సభను సంబంధిత ప్రతినిధులు అందరూ విజయవంతం చేయాలని ఎస్ పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పైడిపల్లి కిషోర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీఎఫ్ అనుబంధ సంస్థలైన స్టూడెంట్ ప్రొటెక్షన్ ఫోర్స్, సొసైటీ ప్రొటెక్షన్ ఫ్రంట్, ఎస్పీఎఫ్ టీవీ ఛానల్ ఏ ఎస్ ఓ అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ లో నాయకులు సభ్యులందరూ కదలి రావాలని తెలియజేశారు. ఈ సభకు జాతీయ రాష్ట్ర లలో ఉన్న ఎస్పీ ఎఫ్ అనుబంధ సంఘాల సభ్యులు నాయకులు అందరు కూడా కదిలి రావాలని పిలుపునిచ్చారు.అలాగే సంఘంలో ఉన్న సభ్యులు నిజాయితీ,నిబద్ధతతో సేవాతత్పరతో విద్యార్థుల సమస్యలు, యువత నిరుద్యోగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించాలని ఆయా రంగాలలో వస్తున్నటువంటి సమస్యలపై ఎప్పటికప్పుడు పాలకవర్గాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార మార్గాలను చూపే దిశగా పాలకవర్గాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఉద్యమ కార్యరూపం ఉండాలని తెలిపారు. అదేవిధంగా కడప జిల్లాలోని ఉక్కు పరిశ్రమ సాధన కోసంఅన్ని వర్గాలను కలుపుకొని ఉద్యమ ప్రణాళికలు రూపొందించాలని విభజన హామీల సాధన కోసం విస్తృత ఉద్యమాన్ని నిర్వహించుకుందామని పైడిపల్లి కిషోర్ తెలియజేశారు.

## రక్తదాన ప్రచారం ప్రారంభం




**కడప సూర్య న్యూస్ :** 14వ తేదీన రక్త దాత దినోత్సవం సందర్భంగా కడప నగరానికి చెందిన ఇండియన్ రెడ్ క్రాస్ సీనియర్ సభ్యులురాయల్ రషీద్ అసోసియేషన్ ఆధ్వర్యంలోరక్తదానప్రచార పోస్టర్లను లైఫ్ లైన్ హాస్పిటల్ నందు డాక్టర్ షేక్ రబ్బాని కేఎస్ హిందీ మెమోరియల్ వ్యవస్థాపకులు ఫర్హాతుల్లా చేతుల మీదగా విడుదల చేయడం జరిగినది. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూరెడ్ క్రాస్ సభ్యులు రాయల్ కరిముల్లా దాదాపు మూడు సంవత్సరాల నుండి రక్తదానంపై ప్రచారం చేస్తూ సేవలందిస్తున్నాను రు అనిన్నారు. ప్రతి ఒక్క యువత ఆరోగ్య వంతులు మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేసి మన కడప జిల్లాను రక్తదాతల జిల్లాగా పేరు తేవడానికి కృషి చేయాలని వారు అన్నారు

## రామోజీ గ్రూప్ సంస్థల అధినేత రామోజీరావు మృతి బాధాకరం

### రామోజీరావు జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం

### తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు



**కడప సూర్యన్యూస్ :** రామోజీ గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి స్వయంకృషితో కష్టపడి అంచలం చెలుగా ఎదిగిన వ్యక్తి రామోజీరావు. ఈనాడు దినపత్రిక స్థాపించి తెలుగు పత్రికా ప్రపంచంలో నవ శకానికి నాంది పలికారు. ఈనాడు మీడియా సంస్థ ద్వారా నిజాలను నిర్భయంగా ప్రసారం చేసి సమాజాన్ని చైతన్యం చేశారు. ఈనాడు ముందడుగు ద్వారా సామాన్యులకు చేరు వగా సమాచార హక్కు చట్టం, సుజలాం, సుఫలాం అంటూ పరిశుభ్రత కోసం ఊరూవాడా చైతన్యం వంటి సామాజిక కార్యక్రమాలు చేపట్టారు.ఆయన మృతి మీడియా రంగానికి, తెలుగుజాతికి తీరని లోటు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను.

## శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ

### శ్రీ బాల శివ డిగ్రీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో మిగిలిన ఆహారం నిరాశ్రయులకు పంపిణీ

### శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్. ఏపీ శివ, జాన్ సెక్రెటరీ. భూమిరెడ్డి రవి కళ్యాణ్






**మైదుకూరు సూర్య న్యూస్ :** మైదుకూరులోని వనిపెట్ రోడ్‌లో ఉన్న శ్రీ బాల శివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాలలో2019-22 సంవత్సరం పూర్వ విద్యార్థులు సమ్మేళన కార్యక్రమం నిర్వహించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మిగిలిన బిర్యాని మరియు ఆహార పదార్థాలు విద్యార్థులు శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ శివ ,జాయినింగ్ సెక్రెటరీ భూమిరెడ్డి రవి కళ్యాణ్ సంధర్శించగా వారు ఆహార పదార్థాలను భోజనాలను తీసుకొని మైదుకూరులోని బస్టాండ్ రోడ్లమీద ఉన్న నిరాశ్రయులకు ఆహార పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ మైదుకూరు లో అనేక కార్యక్రమాల ద్వారా సమాజసేవలో భాగంగా ముందు వెళ్తుందని ఎక్కడైనా ఆహారం మిగిలి ఉన్న సమాచారం తెలియజేస్తే రోడ్ల పైన ఉన్న నిరాశ్రయులకు మరియు అనాధ ఆశ్రమాలకు వారి కుటుంబం పేరుతో వారికి పంపిణీ చేయడం జరుగుతుందని జీవకోటి ఆకలితో అలమటిస్తుందని వీలైనంతవరకు సహాయం చేయడంలో ముందడుగు వేయాలని అలాగే వేస్ట్ పండ్లు కూరగాయలు దాన ఉన్న సమాచారం అందిస్తే మూగజీవాలకు ఆహారం తీర్చే వాళ్ళం అవుతామనిసమాచారం అందివ్వడానికి 7702936047,9000521787 ఈ నెంబర్లకు వివరాలు అందించగలరని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోతెలియజేయడంజరిగింది. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రామోజీరావుకు అక్షరాంజలి



**మైదుకూరు సూర్యన్యూస్ :** ప్రముఖవ్యాపారవేత్త, అక్షరాలనే ఆయువుగా జీవించిన మహోన్నతవ్యక్తి చెరుకూరి రామోజీరావు సంస్మరణసభ యోగి వేమన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలోని సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యోగి వేమన విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ రామోజీరావు అన్నదాత, చతుర, విపుల, తెలుగు వెలుగు, బాలభారతం వంటి పత్రికల సంపాదకుడుగా చిరకీర్తిని గడిరచారన్నారు. తెలుగు వెలుగు పత్రికలో అనేక పరిశోధనాత్మక సాహిత్యవాసాలు రావడంతో పరిశోధక విద్యార్థులకు గొప్ప ఆకరంగా నిలిచిందన్నారు. అన్నదాత పత్రిక వ్యవసాయరంగంలో అనేక విజ్ఞానదాయక విషయాలతో రైతులకు తోడుగా నిలిచింద న్నారు. ఈనాడు దిన పత్రికలో గజ్జెల మల్లారెడ్డి లాంటి అనేకమంది సాహితీ వేత్తలతో విశ్లేషణాత్మక, విజ్ఞానాత్మక కాలమ్స్ రాయించేవారని అన్నారు. ఈనాడు పత్రిక స్థాపించి అర్థశతాబ్ది పూర్తైనప్పటికీ ఈనాటికీ కొనసాగబడడం పత్రిక నైపుణ్యతను తెలియ జేస్తుందన్నారు.సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి మాట్లాడుతూ గుడివాడలో వైష్ణవ కుటుంబంలో పుట్టారని, ఆయన అసలు పేరు రామయ్య కాగా, ఆ పేరు ఆయనకు నచ్చక ప్రాథమిక విద్యకు పాఠశాలలో చేరేసమయంలో రామోజీరావుగా మార్చుకున్నాడని అన్నారు. ఉషాకిరణ్ మూవీస్ సంస్థను ఏర్పాటుచేసి శ్రీవారికి ప్రేమలేఖ, మయూరి, మౌనపోరాటం, ప్రతిఘటన వంటిగొప్పగొప్పసందేశాత్మకసినిమాలను అందించారన్నారు.రామోజీరావుసమాజానికి, సాహిత్యానికి చేసిన సేవలకు తార్కాణంగా ఆంధ్ర విశ్వవిద్యాలయం, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాల యం, శ్రీశ్రీ రవిశంకర్ విశ్వవిద్యాలయాలు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసిందన్నారు. భారత ప్రభుత్వం 2016లోసాహిత్యం,విద్యారంగంలో పద్మవిభూషణ్‌తో రామోజీ రావును గౌరవించిం దన్నారు. బ్రౌన్ గ్రంథాలయ గ్రంథాలయ సహాయ కులు ఎన్.రమేశ్‌రావు మాట్లాడుతూ రామోజీరావు రామోజీఫిల్మ్‌సిటీనిఏర్పాటు చేసి సినిమా రంగానికి గొప్ప వేదికను కల్పించారన్నారు. రచ యిత కొత్తపల్లెరామాంజనేయులు మాట్లాడుతూ ఈటివిని ఏర్పాటుచేసి బుల్లితెరకు అనేక మందిని పరిచయం చేసిన ఘనత రామోజీరావుకు దక్కు తుందన్నారు. నేడు ఆ ఛానల్ తమిళం, కన్నడం, మళయాలం వంటి అనేక భాషల్లో ప్రసార మవడంవిశేషమన్నారు.కార్యక్రమంలోసి.పి.బ్రౌన్‌భాషా పరిశోధనకేంద్రంజూనియర్‌అసిస్టెంట్ ఆర్.వెంకటమరణ,సిబ్బందిసి.నీలకంఠేశ్వర్,పి. శ్రీనివాసులు, పాఠకులురంగ,నాగేంద్ర, శ్రీని వాసులు, అమృత్, ప్రదీప్, శేషాద్రినాథ్, జనార్దన, శ్రీను, సంతోష్ తదితరులు రామోజీరావుకు నివాళులర్పించారు.

## బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ దేవాదాయ ఇనాము భూములను కాపాడాలి

### భూ కబ్జాదారులకు తొత్తుగా మారిన విఆర్ఓ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేయాలి

### ప్రభుత్వ బోర్డులుతొలగించిన భూ కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి-సిపిఐ




**బద్వేలు సూర్య న్యూస్ :** బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని గత పది సంవత్సరాలుగా వివిధ సర్వే నెంబర్లలో ప్రభుత్వ భూములు దేవాదాయ భూములు మాదిగ మాల సాకలి మంగలి కులాలకు సంబంధించినఇనాము భూములు కబ్జాకు గురయ్యాయని వాటిని ప్రభుత్వాధికారులు కాపాడాలని ఈరోజు స్థానిక సిపిఐ కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బద్వేల్ సిపిఐ పట్టణ కార్యదర్శి పెద్దుల్లపల్లి బాలు జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణలు మాట్లాడుతూ బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములు కాపాడాలని దేవాదాయ ఐనాము భూములు సైతం మోరీలు కల్వర్టు చెరువులు ప్రభుత్వ భూములు సైతం మాయమవుతున్నాయని ప్రధానంగా సి కొత్తపల్లి పొలంలో ఒకటో సర్వే నెంబర్ నుండి 89వ సర్వే నెంబరు వరకు ఉన్న వందలాది ఎకరాల భూములు కబ్జాకు గురి అయ్యాయని దీనికి ప్రధానంగా సి కొత్తపల్లి గ్రామ రెవెన్యూ అధికారి జగదీశ్వర్ రెడ్డి తన చేతివాటాన్ని ప్రదర్శిస్తూ ఎక్కడైతే ప్రభుత్వ భూములు ఉన్నాయో వాటిని గుర్తించి కబ్జాదారుల నుండి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకొని పై అధికారులను లోబర్చుకొని కబ్జా దారులకు అంటగట్టడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాడని దానికి బద్వేలు ఎమ్మార్వో సహకరిస్తున్నాడని ఆయన అన్నారు నామకే వాస్తుగా ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ ఏర్పాటు చేసిన మరుక్షణం ఆ బోర్డులు మాయమైన కూడా వారి పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని దాని వెనక కబ్జాదారుల నుండి ఎంత చేతులు మారాయో అర్థమవుతు ఒదని. అన్నది అర్థమవుతుందని అలాగే బద్వేల్ గోపవరం మధ్యలో ఉన్నటువంటి కోట్లాది రూపాయలు విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమించి సొమ్ము చేసుకుంటుంటే రెవెన్యూ యంత్రాంగం చోద్యం చూస్తూ సహరిస్తుందని ఎమ్మార్వో ఆఫీసు ముందరే ఉన్నటువంటి ప్రభుత్వ స్థలాలను కాపాడలేని దయనీయస్థితిలో రెవెన్యూ వ్యవస్థ కొనసాగుతుందని ఆయన అన్నారు అదే ప్రభుత్వ స్థలంలో పేదవారు రెండు సెంట్లు స్థలంలో గుడిసెలు వేసుకుంటే హుటాహుటిన గోపవరం. బద్వేల్ ఎమ్మార్వో పేదలు ఖాళీ చేయాలని వారి పైన ఉక్కు పాదం మోపడం చర్యలకు పాల్పడడం అదే చర్యలు భూకబ్జాదారుల పైన ఎందుకు తీసుకోవడం లేదని ఆ చర్యలు భూకబ్జాదారులకు వర్తించవ అని అన్నారు అవినీతికి పాల్పడుతున్న విఆర్ఓజగదీశ్వర్‌రెడ్డినిసస్పెండ్‌చేయాలి అదే విధంగాభూకబ్జాదాలకుసహకరిస్తున్న బద్వేల్ గోపారం ఎమ్మార్వోల మీద ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కబ్జాకు గురైనటువంటి ప్రభుత్వ స్థలాలను ఆర్డిఓ స్పందించి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని కాదు కూడదు అంటే భారత కమ్యూనిస్టు పార్టీ సీపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతుందని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ నాయకులు మునిరత్నం. చంద్ర. రవణ. రమణ. మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బెంగళూరు వాస్తవ్యులు నిత్యాన్న పథకానికి విరాళాలు



**చక్రాయ పేట ప్రతినిధి సూర్య న్యూస్ :** పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండలం శ్రీ వీరాంజనేయ స్వామివారి దేవస్థానం, గండి క్షేత్రము లో శనివారంశాశ్వత నిత్యాన్నదాన పథకానికి బెంగళూరు వాస్తవ్యులు సదిపిరాళ్ల సురేష్ కుమార్ రెడ్డి సతీమణి మాధవీలత కుమార్తె మానసిరెడ్డి గారు 3,00, 116 రూపాయలు విరాళం బెంగళూరునుండి చక్రాయపేట ఏపీజీబీ లోని దేవస్థానం బ్యాంకు అకౌంటుకు జమ చేసినట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుంద రెడ్డి తెలిపారు. వీరి కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో క్షేమంగా వుండాలని వారి పేరుమీద అర్చన చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి మొక్కు తీర్చుకున్న టిడిపి యువ నాయకులు



**చెన్నూరు సూర్య న్యూస్ :** గడచిన సార్వత్రిక ఎన్ని కల్లో కమలాపురం ఎమ్మెల్యేగా అఖండ మెజారిటీతో పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి గెలిచిన సందర్భంగా చెన్నూరు పడమటి వీధిలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కల్లూరు ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో, పండితులు, పూజారి గిరి స్వామి పూజలు నిర్వహించి వారి మొక్కులు తీర్చారు. ఈ సందర్భంగా శనివారం యువ నాయకులు ఓబుల్ రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి గా పోటీ చేసిన పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి అఖండ మెజారిటీతో గెలవాలని ప్రచారంలో ఉన్నప్పుడు మొక్కుకోవడం జరిగిందని, అదేవిధంగా మా నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డి అఖండ మెజార్టీతో గెలవడం జరిగిందన్నారు. అందుకోసం జనసేన నాయకులు అద్దంకి విశ్వనాథ్ వారి అనుచ రుగనంతో మా యువకులతో కలిసి ఆంజనేయ స్వామికి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కు తీర్చుకోవడం జరిగిందన్నారు. అలాగే మా నాయకుడు కృష్ణ చైతన్య రెడ్డి మునుముందు మరింత ఉన్నత పదవులు అలంకరించాలని ఆంజనేయ స్వామిని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మన్నే మోహన్ రెడ్డి, కొండపేట సుధాకర్ రెడ్డి, యువకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, హరి ఓబుల్ రెడ్డి, నీలి నాగేష్, సి శివకుమార్ రెడ్డి, సి శివారెడ్డి, మహాదేవరెడ్డి, కిషోర్ రెడ్డి, యు సంజీవ్, కార్తీక్ రెడ్డి యువకులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు తప్పవు...జిల్లా ఎస్పీ

– గ్రూప్ అడ్మిన్లదే బాధ్యత



**అనంతపురం క్రైం సూర్య న్యూస్ :** సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు పెడితే పోస్ట్ చేసిన వారితో పాటు గ్రూప్ అడ్మిన్ లపై చర్యలు తీసుకుంట మని తెలిపారు జిల్లా ఎస్పీ గౌతమిసాలి .ఎన్నికల ఫలితాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రాం, తదితర సోషల్ మీడియాలో చాలా మంది రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నట్లు తెలుస్తోందనీ ఇళ్లను ముట్టడిస్తాం దాడులు చేస్తాం అంటూ బెదిరింపులు లేదా తీవ్రమైన హెచ్చరికలు చేస్తూ పోస్ట్ లు పెడుతున్నారనీ అంతేకాకుండా వ్యక్తిగత దూషణలకు దిగడం అవాస్తవాలు ప్రచారం చేస్తుండటం జరుగుతోందనీ ఇలా... రెచ్చగొట్టే పోస్టులు పెట్టడం వల్ల శాంతిభద్రతలకు విఘాతం ఏర్పడే పరిస్థితులు ఎదురవుతున్నా యన్నారు.సోషల్ మీడియాలో ఈతరహా పోస్టులు పెట్టె వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఫేస్ బుక్, వాట్సాప్‌లలో గ్రూప్అడ్మిన్ లు గ్రూప్ సభ్యులు ఏదిబడితే అది పోస్ట్ చేయకుండా ఉండేలా జాగ్రత్త తీసుకోవాలి. లేకుంటే గ్రూప్ సభ్యులు చేసిన పోస్టులకు కూడా గ్రూప్ అడ్మిన్లే బాధ్యులు అవుతారు. ఒకవేళ అవి రెచ్చగొట్టే పోస్టులు, వదంతులు, తప్పుడు ప్రచారాలు అయితే చట్టరీత్యా చర్యలు తప్పవని తెలిపారు.రెచ్చగొట్టే పోస్టలు, ఫోటోలు, వీడియోలను షేర్ చేయడం లేదా స్టేటస్‌లుగా పెట్టడం కూడా నిషిద్ధమని పేర్కొన్నారు. ఈ విషయంలో వాట్సాప్‌లోని గ్రూప్ అడ్మిన్లు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# ఏకలవ్య అకాడమీలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్



**రాజంపేట టౌన్ సూర్య న్యూస్ :** ఏకలవ్య మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నందు శనివారం మాస్టర్లు ఆర్.ఎన్ రెడ్డి ప్రవీణ్, ఉద్దండపు బాలాజీ ల ఆధ్వర్యంలో బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఇందులో పదిమంది క్రీడాకారులు ఎల్లో బెల్టు, ఐదు మంది గ్రీన్ బెల్టు, ఒక క్రీడాకారిణి రెడ్ బెల్ట్ నందు ఉత్తీర్ణత సాధించినట్లు మాస్టర్లు తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ చెన్నూరు సునీల్ కుమార్, ప్రభుత్వఉపాధ్యా యులు ఓబులేసు పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ అంటే సామర్థ్య పరీక్ష అని, ఇందులో క్రీడాకారులు తమ సామర్థ్యం తో పాటు ప్రతిభా పాటవాలు ప్రద ర్శించిన వారికి సర్టిఫికెట్లు, బెల్టులు అందజేయడం జరుగుతుందని వివరించారు. టైక్వాండో సాధనతో ఆత్మ రక్షణ మాత్రమే కాక ఆరోగ్యవంతులుగా ఉంటూ నిత్యం ఆత్మవిశ్వాసంతో మెలగుతారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడలకు పెద్దపీట వేస్తూ క్రీడా కోటా ద్వారా ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని అన్నారు. విద్యార్థులు కఠోర సాధన చేసి ఒలంపిక్ స్థాయికి ఎదిగి రాష్ట్రానికి, దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని రావాలని సూచించారు. అనంతరం ఉత్తీర్ణత సాధించిన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు పి.శివ కుమార్, ఏ.వికాస్, కె.ఎల్ భార్గవి, కె.ఎల్ జ్వలిత లక్ష్మి, డి.అక్షయ విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్నారులకు టీకాలే శ్రీరామ రక్ష : డాక్టర్ పి.ఓబులేసు



**మైదుకూరు సూర్య న్యూస్ :** మైదుకూరు నియోజకవర్గం లోని చాపాడు మండలం చిన్నారులకు టీకాలే శ్రీరామ రక్ష అని చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు, చిన్నారుల తల్లులకు తెలియజేశారు.నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోనీ యన్. అనంతపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో శనివారం చేపట్టిన సాధారణ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం తీరును డాక్టర్ పి. ఓబులేసు పరిశీలించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఓబులేసు మాట్లాడుతూ టీకాలు ప్రతి సచివాలయం, అంగన్వాడీ కేంద్రాలలోను ప్రతి శనివారం, బుధవారం తమ తం గ్రామాలకు వైద్య సిబ్బంది వచ్చినప్పుడు తప్పనిసరిగా బిడ్డలకు టీకాలు వేయించాలని సూచించారు.చిన్నారుల తల్లులల గురించి మాట్లాడుతూ ముర్రు పాలు బిడ్డకు మొదటి టీకా అని ఎంతో శ్రేష్టమని డాక్టర్ ఓబులేసు పేర్కొ న్నారు. బిడ్డకు పాలు ఇవ్వడం వలన తల్లికి రొమ్ము క్యాన్సర్ రాదని, బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రు పాలు తాగించాలన్నారు, పుట్టినప్రతి బిడ్డకు టీకాలు తప్పనిసరిగా వేయాలని వైద్యసిబ్బందికి,ఆశాకార్యకర్తలకుఆయన తెలిపారు. ఈకార్యక్రమంలోమండలఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య ఆశ నోడల్ పర్సన్ సుకన్య, సూపర్ వైజర్స్ బాబు రెడ్డి, సరస్వతి,ఏ యన్ యం సుజాత,అంగన్వాడీ కార్యకర్త నిర్మల ఆశా కార్యకర్త కె. జయమ్మ, చిన్నారుల, తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు సేవలు వెలకట్టలేనివి

ఐ.ఏం.ఏం మహబూబ్ బాషా



**అనంతపురం క్రైం సూర్యన్యూస్:** తెలుగు భాషకు రామోజీరావు చేసిన సేవలు మరువలేనివి అని పేర్కొన్నారు టిడిపి మైనార్టీ నాయకులు భాష. అనంతపురం అర్బన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంతాపసభలోఆయన మాట్లాడుతూ ఈనాడు అధినేత రామోజీ రావు లేరన్న వార్త తెలుగు జాతిని శోకసంద్రంలో ముంచిందన్నారు.. పాత్రికేయ రంగం పై చెరగని ముద్ర వేసిన ఈనాడు అధినేత రామోజీ రావు లేరనే వార్త ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తోందన్నారు.. సినీరంగంలో కూడా ఎంతోమంది సామాన్యకళాకారులనుపరిచయంచేసిన మహొన్నత వ్యక్తి రామోజీరావు..ఈ విధంగా తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన రామోజీ రావు లేరన్న దుర్వార్త తెలుగు జాతిని శోకసంద్రంలో ముంచి వేసిందన్నారు.

# ఢిల్లీలోని ఆంధ్ర భవన్‌లో రామోజీరావుకు ఘన నివాళులు



**రాజంపేట ప్రతినిధి సూర్యన్యూస్ :** ఢిల్లీలోని ఆంధ్ర భవన్లో రామోజీ రావు పరమపదించిన సందర్భంగా తెలుగు ప్రజా ప్రతినిధులు బిజెపి నాయకులు తో కలిసి వారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతు గుంట రమేష్ నాయుడు జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ మాట్లాడుతూ పత్రిక రంగంలో ఒక కొత్త వరవడి సృష్టించి ఎందరో యువకులకు ఆదర్శంగా నిలిచి అంచలంచెలుగా ఎదిగిన మీడియా మొగల్ రామోజీరావుమరణం పట్ల వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరుఅసెంబ్లీకన్వీనర్‌చంగల్ రాజు పీలేరు అసెంబ్లీ కన్వీనర్ పోత్తూరు శ్రీకాంత్‌బిజెపినాయకులుశివారాయల్‌జనసేననాయకులుసుంకర శ్రీనివాసులుభాస్కర్‌రావుబీజేవైఎంనాయకులుయన్.హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు

# అందరూ శాంతిభద్రతలు నెలకొల్పేలా చూడాలి

మైదుకూరు అర్బన్ సీఐ ఏపీ మస్తాన్

**మైదుకూరు సూర్యన్యూస్ :** కడప జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు, ఎస్డిపిఓ మైదుకూరు ఆధ్వర్యంలో అర్బన్ సీఐ ఏపీ మస్తాన్ మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా మైదుకూరులోని వనిపెంట గ్రామంలో పీస్ కమిటీ కార్యక్రమం ఏర్పాటు చేసి ఎన్నికల ఫలితాల అనంతరం ఎటువంటి వ్యక్తిగత మరియు పార్టీ పరమైన గొడవలు చేసుకోకూడదని, అందరూ శాంతిభద్రతలు నెలకొల్పేలా చూడాలని, ఏ గ్రామంలో కూడా ఎటువంటి అఘాయిత్యాలు చేసుకోరాదని పెద్దమనుషులకు చెప్పడం జరిగినది.గవర్నమెంట్ ప్రాపర్టీస్ కానీ, ప్రైవేట్ ప్రాపర్టీస్ గాని ధ్వంశమయ్యే విధంగా చేయకుండా చూసుకోవలసిన బాధ్యత పెద్దమనుషులుగా మీదే అని వారికి వివరించడం జరిగింది.గ్రామాలలో ఎటువంటి సమస్యలు లేకుండా ఉండాలని గ్రామ పీస్ కమిటీ సభ్యులకు సూచనలు ఇవ్వడం జరిగింది.




పులివెందుల, వైజాగ్, అనంతపురం, హిందూపురం పట్టణాల్లో
నిర్మిస్తున్న జగనన్న గృహాలకు, మా బ్రిక్స్ సరఫరా చేస్తున్నాము.
మరియు పులివెందుల మెడికల్ కళాశాల భవనాల నిర్మాణానికి
మా బ్రిక్స్(ఆర్‌బిఐ) ను సరఫరా చేస్తున్నాము.
గన్నవరం, రేణిగుంట ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్టు కాంపౌండ్ వాల్ నిర్మాణానికి,
మరియు కడప ఎయిర్‌పోర్టు పార్కింగ్ టైల్స్‌కు సరఫరా చేశామని
తెలుపుటకు సంతోషిస్తున్నాము.
ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో అధునాత సాంకేతిక పరిజ్ఞాంతో కూడిన
మిష్నరీతో మా వద్ద రోజుకు 50 వేల నుండి లక్ష బ్రిక్స్
ఉత్పత్తి అవుతున్నాయి. బ్రిక్స్ కావాల్సిన వారు
ఈ క్రింది నెంబర్ల సంప్రదించండి.
సెల్ : 7672042522, 8500425222,
8500425111 .
Interlocking Pavers
Concrete Bricks
Block
ఇట్లు మీ....
RBI
BRICKS
RELIABLE BRICK INDUSTRIES
మొగల్ ఇర్షాద్ బేగ్
కదిరి
సెల్ : 76720 42522, 85004 25222,
85004 25111

## ప్రభుత్వ ఆసుపత్రిలో చేరితే ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందే...?




**గుంతకల్లు ప్రతినిధి సూర్య న్యూస్:** ఈమధ్యకాలంలో మధ్యతరగతి కుటుంబాల్లో కూడా విద్యుత్. అంతరాయం ఎక్కువగా ఉన్నందున చాలామంది పిల్లలకు ఇబ్బందులు కలగకుండా ఇంవేటర్లు అమర్చుకొని అలవాటు చేసుకున్నారు. వందలాదిమంది వస్తున్న రోగులు ఇబ్బంది కలుగుతున్న ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో కరెంటు లేకపోతే రోగులు పడాల్సిందే అంటున్నారు ఎక్కడో కాదు సుమ వివరాల్లో కొలితే గుంతకల్లు నియోజకవర్గం పామిడి పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ వైద్యశాల నందు విద్యుత్ అంతరాయం కలిగితే ప్రాణాలు పోయినట్టే ఇంత పెద్ద ఆసుపత్రిలో జనరేటర్ ఉన్న ఇక్కడ పనిచేసే సిబ్బంది నిజం చూస్తూ ఊరికే ఉంటారు విద్యుత్ అంతరాయం రోజుకు గంటల తరబడి అధికారులు విద్యుత్ అధికారులు కరెంటు తీసేస్తున్న ఇక్కడ పనిచేసే సిబ్బంది మాత్రం రోగుల. ప్రాణాలతో చెలగాటలాడుతూ చూస్తుంటారు ఎవరైనా ఇక్కడ జనరేటర్ ఉంది. కదా ఎందుకు దీన్ని ఉపయోగించుకోరు అని అడిగితే డీజిల్ లేదని పట్టుమని పది సెకండ్లలో సమాధానం చెప్పి చెయ్యి దులుపుకుంటారు ప్రాణాలు పోయిన తర్వాత మాత్రం అయ్యో పాపం అంటూ పనిచేసే సిబ్బంది చోద్యం చూడటంపై పల అనుమానాలకు తావిస్తోంది ఇక్కడ పని చేస్తే మెడికల్.ఆఫీసర్.డాక్టర్ శివ కార్తీక్ రెడ్డి స్పందించి ప్రజలు ప్రాణాలు కాపాడాలని పామిడి మండల ప్రజలు కోరుతున్నారు





# విలేఖరులు కావలెను

ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి

**కడప జిల్లా**

**కడప నియోజకవర్గంలో**
కడప సిటీ, క్రైం, కమలాపురం
**జమ్మలమడుగు నియోజకవర్గంలో**
జమ్మలమడుగు రూరల్, మైలవరం, పెద్దముడియం
**ప్రొద్దుటూరు నియోజకవర్గంలో**
ప్రొద్దుటూరు రూరల్, రాజుపాళెం
**మైదుకూరు నియోజకవర్గంలో**
మైదుకూరు ఆర్.సి. ఇన్‌చార్జి
ఖాజీపేట, బీ మఠం
**బద్వేలు నియోజకవర్గంలో**
బద్వేలు రూరల్, కలసపాడు, కాసినాయన, పోరుమామిళ్ళ
**పులివెందుల నియోజకవర్గంలో**
సింహాద్రిపురం, వేంపల్లి రూరల్

**అన్నమయ్య జిల్లా**

**రాయచోటిలో**
రాయచోటి రూరల్, సంబేపల్లి
**పీలేరు నియోజకవర్గంలో**
కలికిరి, గుర్రంకొండ, వాయల్పాడు, పెద్దమండెం
**మదనపల్లి నియోజకవర్గంలో**
మదనపల్లి టౌన్,రామసముద్రం
**తంబళ్లపల్లె నియోజకవర్గంలో**
తంబళ్లపల్లి ఆర్.సి.ఇన్‌చార్జి
పిటియం, మొలకలచెరువు, తంబళ్లపల్లె, బి.కొత్తకోట, పెద్దమండెం, కురుబలకోట

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

Truth of News సూర్య వాస్తవం http://www.suryavastavam.com

ఇర్షాద్ బేగ్
సెల్ : 76720 42522
8500425222


## రామోజీరావుకు నివాళులర్పించిన చిట్వేలి టిడిపి శ్రేణులు

**రైల్వే కోడూరు సూర్య న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం చిట్వేల్ మండలంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, ఈనాడు అధినేత రామోజీరావుమృతిపట్ల చిట్వేలి టిడిపి కార్యాలయంలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపత్రిక,సినీపరిశ్రమకుఆయనమృతి తీరని లోటు అని వారన్నారు. ఈ కార్యక్రమంలో చిట్వేలు మండల టిడిపి వైస్ ప్రెసిడెంట్ వెంకటేష్ రాజు, మైలపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కోటయ్య నాయుడు, చంద్రమౌళి గౌడ్, ఈశ్వరయ్య, శివప్రసాద్ గౌడ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఈశ్వరుని కలిసిన తెరేపా కార్యకర్తలు

**గుంతకల్లు ప్రతినిధి సూర్యన్యూస్ :** గుంతకల్లు. నియోజకవర్గ శాసనసభ్యుడు గుమ్మనూ రు జయరాం కుమారుడు ఈశ్వర్ శనివారం ఆర్ఆర్ రమేష్ గెస్ట్ హౌస్ నందు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు అందులో భాగంగానే తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు కలిసికట్టుగా పనిచేసి గుమ్మలూరు జయరాముని అఖండ మెజార్టీతో గెలిపించారు మీ అందరి రుణం కష్టపడిన వారిని గుర్తించి వారికి తగిన న్యాయం చేస్తామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలోవడ్డేఆనందుసుదర్శన్‌బాబు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## రామోజీరావు మృతికి సంతాపం



**ప్రొద్దుటూరు, సూర్యన్యూస్:** టిడిపిపట్టణాధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి కార్యాలయంలోశనివారంరామోజీరావుమృతికిసంతాపంతెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు ఇవి సుధాకర్ రెడ్డి, తెలుగుయువతరాష్ట్రఅధికారప్రతినిధి నల్లబోతుల నాగరాజు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, పెన్నా నగర్ సుధాకర్, రాజకులయప్ప, మబు హుస్సేన్, బాబా ఫక్రుద్దీన్,దోసకాయల మనోహర్, మధు, అంకలయ చిరంజీవి పాల్గొన్నారు

## హిందూ ధర్మ ప్రచారం కరపత్రాలు ఆవిష్కరణ

– బిజెపి నాయకులు ఆరవేటి హరికృష్ణ



**దువ్వూరు, సూర్య న్యూస్ :** హిందూ ధర్మ ప్రచారం కరపత్రాలను స్టిక్కర్లను ఆవిష్కరించినట్లు బిజెపి రాష్ట్ర కార్యవర్గ మాజీ సభ్యులు ఆరబెట్టి హరికృష్ణ పేర్కొన్నారు.శనివారం దువ్వూరు మండలం చింతకుంట ఎస్సీ కాలనీలోనీ రామాలయంలో సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ ప్రచారము కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కరపత్రమును, స్టిక్కర్లు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సమరసత ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు ఆరవేటి హరికృష్ణ పాల్గొన్నారు. సమర సేవా ఫౌండేషన్ ప్రతినిధులు సుబ్రహ్మణ్యం, ప్రకాశం మరియు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## విచ్చలవిడిగా ప్లాస్టిక్ కవర్లు అమ్మకాలు

**ఖాజీపేట సూర్య న్యూస్ :** ప్లాస్టిక్ ఆరోగ్యానికి ప్రమాదకరమని వాతావరణం పై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా కూడా ప్లాస్టిక్ వినియోగం ఏ మాత్రం తగ్గడం లేదు అన్ని దుకాణాల్లో ఎదేచ్ఛగా ప్లాస్టిక్ కవర్లు విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించడంలో అధికారుల ఆంతర్యం ఏమిటో అర్థం కావడంలేదని ప్రజలు వాపోతున్నారు 50 మైక్రాన్ ల కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించినప్పటికీ దీనిని పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం మాత్రం నిర్లక్ష్యం చూపుతు అలసత్వం వహించడం కారణంగా మురికి కాలువలలో ప్లాస్టిక్ కుప్పలుగా మరుతున్నాయని దీని కారణంగా పర్యావరణం దెబ్బతింటుందని తెలిసినా కూడా ఏమాత్రం లెక్క చేయకుండా ప్లాస్టిక్ నిషేధం అమల్లో ఉన్నప్పటికీ వ్యాపారస్తులు మాత్రం వారు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్లాస్టిక్ కవర్ లు విక్రయిస్తున్నారని ప్లాస్టిక్ హెూల్ సేల్ షాప్ లపై అధికారుల దృష్టి పెట్టిన దాఖలాలు లేవని సాధారణ షాపుల నుండి సూపర్ మార్కెట్ వరకు ప్లాస్టిక్ విక్రయాలు ఎదేచ్ఛగా కొనసాగు తున్నాయని ప్రతిరోజు టన్నుల కొద్ది ప్లాస్టిక్ కవర్ లు చెత్త రూపంలో బయటికి వస్తున్నాయని కావున దీని కారణంగా పర్యావరణం పాడైపోతుందని ప్లాస్టిక్ వినియోగం పై చర్యలు తీసుకునేందుకు అధికారుల నిర్లక్ష్యం దేనికో అర్థం కావడం లేదని ప్రజలు వాపోతున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్లాస్టిక్ కవర్లు నిషేధించడంపై దృష్టి పెట్టి వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుని ప్లాస్టిక్ మహమ్మారిని తరిమికొట్టే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు

# అనంతలో ఫ్రీ-లెఫ్ట్ ట్రాఫిక్ రూల్స్ అమలు

**అనంతపురం క్రైం సూర్య న్యూస్ :** అనంతపురంలోని ప్రధాన కూడళ్ళు అయిన టవర్ క్లాక్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, సూర్యనగర్ సర్కిల్ లో వాహనదారులు వెళ్లేందుకు "ఫ్రీ- లెఫ్ట్ " ఏర్పాటు చేస్తూ బారికేడ్లు ఏర్పాటు చేస్తూ ఎస్పీ గౌతమిశాలి ఆదేశాలు జారీ చేశారు.

**టవర్ క్లాక్ సర్కిల్:** 1. ఎన్టీఆర్ సర్కిల్ వైపు నుండి సప్తగిరి సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు2. పిటిసిఫ్లైఓవర్ నుండి ఎన్టీఆర్ సర్కిల్ వెళ్ళేందుకు-3 బారికేడ్లు3. సప్తగిరి సర్కిల్ వైపు నుండి పిటిసి ఫ్లై ఓవర్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు

**సప్తగిరి సర్కిల్:** 1. రాజు రోడ్డు నుండి సూర్యనగర్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-3 బారికేడ్లు2. సూర్యనగర్ సర్కిల్ వైపు నుండి అంబేద్కర్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-3 బారికేడ్లు3. అంబేద్కర్ సర్కిల్ వైపు టవర్ క్లాక్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-3 బారికేడ్లు.

**శ్రీకంఠం సర్కిల్ :** 1. ఆర్టీసీ బస్ స్టాండ్ వైపు నుండి జీవన జ్యోతి సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు2. జీవన జ్యోతి సర్కిల్ వైపు నుండి రాజు రోడ్డు వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు3. రాజు రోడ్డు నుండి ఎన్టీఆర్ సర్కిల్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు4. ఎన్టీఆర్ సర్కిల్ నుండి ఆర్టీసీ బస్ స్టాండ్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు.

**సూర్యనగర్ సర్కిల్:** 1. కలెక్టరు ఆఫీసు వైపు నుండి సప్తగిరిసర్కిల్‌వైపువెళ్ళేందుకు-2బారికేడ్లు2. జీవన జ్యోతి సర్కిల్ నుండి ఓల్డ్ టౌన్ వైపు వెళ్ళేందుకు-2 బారికేడ్లు3. సప్తగిరి సర్కిల్ వైపు నుండి జీవన జ్యోతిసర్కిల్‌వైపువెళ్ళేందుకు-2 బారికేడ్లుఏర్పాటు చేశారు.శనివారంనుండి వాహన దారులు "ఫ్రీ-లెఫ్ట్"వెళ్ళేందుకుకొత్తబారికేడ్లనుఏర్పాటు చేయడముజరిగినది.దీనికిఅనుగుణంగావాహన దారులు సదరురూట్‌లనందుఫ్రీలెఫ్ట్‌అయితేడైరెక్ట్‌గా వెళ్లేందుకుఅవకాశముకల్పించడముజరిగింది. వాహనదారులుట్రాఫిక్‌నియమాలనుపాటించడము వలన అనంతపురము టౌన్ నందు ట్రాఫిక్ సమస్యలు తగ్గించేందుకు సహకరించాలని కోరారు

## విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ..




**కమలాపురం సూర్యన్యూస్** : మండల పరిధిలోని వివరపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల బాలబాలికలకు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు శనివారం విపరాపురం గ్రామంలోని బాలబాలికలకు పిఆశ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరం అన్నారు చాలామంది పేద విద్యార్థులు ఆర్థిక స్తోమతలేక చదువుకోలేక ఇండ్ల కాడ ఉండే పరిస్థితి ఏర్పడుతుందని అలాంటి విద్యార్థులకు చదువుకున్న ప్రోత్సహిస్తూ విద్యాసామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు లీడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సందాస్ హనీ వారి ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థులకు నోటుబుక్స్ పెన్నులు పెన్సిల్లు క్లిప్ అట్టలు బాక్సులు కలిపి స్టడీ మెటీరియల్ పంపిణీ చేశామన్నారు ఇంకా దాతల సహకారంతో అనేక సేవా కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు..

## రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రాజీనామా



**రాజంపేట టౌన్ సూర్య న్యూస్ :** రాజంపేట మార్కెట్ కమిటీ చైర్పర్సన్ములక్కాయల సుమిత్రారెడ్డి రాజీ నామా చేశారు. అదే విధంగా వైస్ ఛైర్మెన్ గా ఉ న్నటువంటి ఆమె భర్త ములక్కాయల మురళీమోహా న్ రెడ్డి , ఇతర కమిటీ స భ్యులు మరి కొంత మంది రాజీనామా చేసినట్లు వారు - తెలియజేశారు. నిన్న జడ్పీ ఛైర్మెన్ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయడంతో ఆయన ఆనుచరులుగా కొనసాగుతున్నటువంటి పోలి మురళీమోహన్రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్పర్సన్ ములక్కాయల సమిత్రారెడ్డిలు, రాజీనామా చేశారు

## రెచ్చగొట్టె పోస్టులు పెడితే చర్యలు తప్పవు

### అందుకు గ్రూప్ అడ్మిన్ లే బాధ్యులు -ఎస్పీ మాధవరెడ్డి హెచ్చరిక

### తప్పుడు ప్రచారాలు చేసే వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవు



**అనంతపురం క్రైం సూర్య న్యూస్:** సోషల్ మీడియా ద్వారా రెచ్చగొట్టే పోస్టులు పెడితే అటువంటి వారిపై చర్యలు తీసుకోవడమే కాకుండా అందుకు గ్రూప్ అడ్మిన్లే బాధ్యులుగా పరిగణించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మాధవ్ రెడ్డి హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించమన్నారు .కౌంటింగ్ అనంతరం వాట్సప్, ఫేస్బుక్, సోషల్ మీడియాలో కొందరు రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెడుతున్నట్లు పోలీసులకు సమాచారం వస్తుందని ,ఇటువంటి రెచ్చగొట్టే పోస్టులకు స్వస్తి పలకాలని లేదంటే పోలీస్ శాఖ పరంగా తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు.ఎన్నికల ఫలితాల అనంతరం వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలలో కొందరు రెచ్చగొట్టే పోస్టులు పెడుతున్నారని సమాచారం అందింది. ఇలాంటి పోస్టులు వ్యాపింపచేయడం ద్వారా ప్రజలను భయాందోళనలకు గురిచేస్తున్నారు.గ్రూపులలో ఎవరైనా శాంతి భద్రతలకు ప్రశాంతతకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెడితే అలాంటి వారిపైనే కాకుండా గ్రూప్ అడ్మిన్ లపై కూడా చట్ట పరమైన చర్యలు తప్ప మన్నారు.వివాదాస్పద పోస్టులు, తప్పుదారిపట్టించే సమాచారం పెట్టినవారిని గ్రూప్ నుండి వెంటనే తొలగించాలినిరెచ్చగొట్టే పోస్టులు వదంతులు తప్పుడు ప్రచారాలు అయితే వెంటనేచట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్పీ తెలిపారు. అసత్యప్రచారాలు, విద్వేషాలను ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్టరీత్యా నేరమన్నారు.ఇలాంటిచర్యలుసామాజికశాంతిభద్రతలకుప్రమాదకర మని వీటినిపూర్తిగాఅరికట్టడమేలక్ష్యంగాచర్యలుచేపడతామన్నారు.ప్రజలు సామాజికశాంతిభద్రతలను,కాపాడుకోవడానికిఅందరూసహకరించిఇలాంటి నేం చర్యలనుఅరికట్టాలని,ఇలాంటి వదంతలు ఎవరు నమ్మవద్దని ఎస్పీ కోరారు.

## రామోజీ రావుమృతికి సంతాపం తెలియజేసిన టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి



**రాజంపేట టౌన్ సూర్య న్యూస్ :** ఆదర్శ ప్రాయమైన జీవితం గడపడం కొందరికే సాధ్యం, అందులో రామోజీ రావు ప్రధములు అని రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి తెలియజేశారు. విలువలతో కూడిన పత్రికా, ఎలక్ట్రానిక్ మీడియా రంగాలలో ఎంతోవిప్లవంతీసుకొచ్చిన రామోజీ రావు గారిజీవితంఎందరికో ఆదర్శం. ఈనాడు ,ఈటీవీ, వంటి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,మార్గదర్శిగ్రూప్ వంటి రామోజీ సంస్థల ద్వారా ఎందరికో ఉపాధి కల్పించిన గొప్ప వ్యక్తి రామోజీ రావు గారినీ కోల్పోవడం పత్రికా రంగానికి తీరని లోటు. ఎక్కడున్నా వారి మనసుకు శాంతి చేకూరాలని తెలియచేశారు.

## కడప జిల్లా డిసిఎంఎస్ చైర్ పర్సన్ రాజీనామా



**రాజంపేట రూరల్ సూర్యన్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా డిసిఎంఎస్ చైర్ పర్సన్ దండు చంద్ర లీల తన పదవికి రాజీనామా చేశారులిఅకేపాటి అమర నాథ్ రెడ్డీకి ముఖ్య అను చరులుగా ఉన్నారు ఈమె భర్త దండు గోపి వైస్ ఆర్సియస్సి సెల్ నాయకులుగా కూడ ఉన్నారు